న్యాయవాద వృత్తి పవిత్రమైంది : సివిల్ జడ్జి శ్యామ్

న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్

హుజూర్‌నగర్, జూలై 22 : న్యాయవాద వృత్తి పవిత్రమైందని హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ అన్నారు. కోర్టులో బార్ అసోసియేషన్‌లో సోమవారం నూతన అడ్వకేట్ అజ్మీరా చందు పరిచయ కార్యక్రమంలో న్యాయవాదులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జీ మారుతి ప్రసాద్, న్యాయవాదులు పాల్గొన్నారు.

సూర్యాపేట : పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు

విద్యా రంగానికి 30శాతం నిధులు కేటాయించాలి : పీడీఎస్‌యూ

బొడ్రాయిబజార్, జూలై 22 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే బడ్జెట్‌లో విద్యా రంగానికి 30శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలసి పట్టణంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటికీ విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం ఆ శాఖపై వారికున్న నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందన్నారు. పీడీఎస్‌యూ నాయకులు సంధ్య, వర్షిణి, శైలజ, మమత, శర్వాణి, మధు, వినయ్, నవీన్, పవన్, మహేష్, సాయి తదితరులున్నారు.

తిరుమలగిరి(నాగారం) : అసెంబ్లీ సమావేశాల్లో 30శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు పేరాల గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సరిపడా సిబ్బంది లేని విద్యాసంస్థల్లో భర్తీ చేయాలని కోరారు.

హుజూర్‌నగర్ : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మాలోత్ చందర్‌రావు అన్నారు. పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. నాయకులు భాను ప్రకాశ్, నరేందర్, అనిల్ మోహన్ , చరణ్ పాల్గొన్నారు.

రైస్ మిల్లులో ఆర్డీఓ తనిఖీ

సోమేశ్వర మిల్లులో ధాన్యం నిల్వలను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు, సీఐ చరమదరాజు

నేరేడుచర్ల, జూలై 22 : మండలంలోని ముకుందాపురం గ్రామం వద్ద ఉన్న సోమేశ్వర రైస్ మిల్లు, మండల కేంద్రంలోని తిరుమల రైస్ మిల్లులపై సోమవారం ఆర్డీఓ శ్రీనివాసులు రెవెన్యూ, పోలీస్, సివిల్ సప్లయ్ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ రెండు రైసు మిల్లుల్లో ప్రభుత్వం కేటాయించిన సీఎంఆర్ ధాన్యం కంటే నిల్వలు తక్కువగా ఉన్నట్లు గుర్తించి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. తనిఖీల్లో హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు, నేరేడుచర్ల తాసీల్దార్ సైదులు, డీటీ కమలాకర్, నరేందర్, సివిల్ సప్లయ్ డీటీ రాజశేఖర్, ఆర్ఐ నర్సయ్య ఉన్నారు.

పేదల పక్షాన నిలిచిన మహాకవి దాశరథి

- పెన్షనర్ల సంఘం నల్లగొండ యూనిట్ అధ్యక్షుడు గజవెల్లి సత్యం

దాశరథి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న పెన్షనర్లు, కవులు

రామగిరి, జూలై 22 : పేద ప్రజల పక్షాన నిలిచి, ఆనాటి నిజాం నిరంకుశ పాలనను తన కవిత్వం ద్వారా తీవ్రంగా ఖండించిన మహనీయుడు దాశరథి అని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నల్లగొండ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాదా వాసుదేవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన దాశరథి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాల్లో వారు పాల్గొని దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవి రచయిత పున్న అంజయ్య, పెన్షనర్స్ సంఘం నాయకులు జెల్లా పుల్లయ్య, ఆంజనేయులు, రామలింగయ్య, చొల్లెటి ప్రభాకర్, కేశవాచారి, కత్తుల శంకర్ పాల్గొన్నారు.

డీవీఎం విద్య శిక్షణ కళాశాలలో...

చర్లపల్లిలోని డీవీఎం విద్యాశిక్షణ కళాశాలలో దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాలల ప్రిన్సిపాల్స్ పి.గంగాధర్‌రావు, ఎన్. శ్రీదేవి, బొళ్ల నారాయణరెడ్డి, బొడ్డుపల్లి రామకృష్ణ, సూపరిండెంట్ చొల్లెటి శ్రీధర్ పాల్గొన్నారు.

నల్లగొండ సిటీ : కనగల్ మండలం చిన్నమాదారం ఉన్నత పాఠశాలలో దాశరథి చిత్రపటానికి హెచ్ఎం పద్మ, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

జాన్యానాయక్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి, జూన్ 22 : మండలంలోని బాణాలకుంట తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రమావత్ హరిచంద్, బాలాజీనగర్‌కు చెందిన బావోజీ మెగావత్ జాన్యానాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సోమవారం పరామర్శించారు. పార్టీ కోసం వారు చేసిన సేవలను కొనియాడారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి, నాయకులు మాదా సుధాకర్, బొడ్డుపల్లి మహేందర్, కర్నాటి రవికుమార్, రాయిన బోయిన శ్రీను, కుంటిగొర్ల వెంకటయ్య ఉన్నారు.

రైతులకు బ్యాంకర్లు సహకరించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

రైతుకు రుణమాఫీ పత్రాన్ని బ్యాంకు నుంచి అందిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, జూలై 22 : రుణమాఫీలో రైతులకు బ్యాంకర్లు పూర్తి సహకారం అందించాలని, వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నాగార్జున గ్రామీణ వికాస్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకుల్లో జరుగుతున్న రుణమాఫీ ప్రక్రియను సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా కేసారం గ్రామానికి చెందిన రైతు మేరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వాల్యా తండాకు చెందిన ధరావత్ నాగులు, పిల్లల జగ్గు తండాకు చెందిన గుగులోతు సాజీలతో కలెక్టర్ మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ చింతల బాపూజి, డీఏఓ శ్రీధర్ రెడ్డి, దినకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీని పరిష్కరించాలి : కలెక్టర్

సూర్యాపేట : ప్రజావాణిలో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలని, అప్పుడే ప్రజలకు నమ్మకం కలుగుతుందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి ప్రజావాణి నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారం కోసం 38 దరఖాస్తులు రాగా, డీఆర్‌డీఓ 12, డీఎంహెచ్‌ఓ8, ఇతర శాఖలకు 22 చొప్పున మొత్తం 80 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీసీఈఓ అప్పారావు, డీఆర్‌డీఓ మధుసూదన్ రాజు, డీఈఓ అశోక్, డీడబ్ల్యూఓ వెంకటరమణ, సంక్షేమ అధికారులు లత, శంకర్, తదితరులున్నారు.

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి: ఆర్డీఓ

ఆత్మకూర్.ఎస్ : ప్రజల ఫిర్యాదును పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆర్డీఓ వేణు మాధవరావు అన్నారు. తాసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశమై మాట్లాడారు. తాసీల్దార్ వినోద్‌కుమార్, ఎంపీడీఓ ఎండీ హసీం, డీటీ హరిశ్చంద్రప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

పాత బస్టాండ్‌కు బస్సు సర్వీసులు పునరుద్ధరిస్తాం : డీఎం

హుజూర్‌నగర్, జూలై 22 : పట్టణంలోని పాత బస్టాండ్‌కు బస్సు సర్వీసులను పునరుద్ధరిస్తామని కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీహర్ష అన్నారు. హుజూర్‌నగర్ పాత బస్టాండ్‌ను సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

రైతు బీమా సద్వినియోగం చేసుకోవాలి : ఏఓ వెంకటేశ్వర్లు

తిరుమలగిరి జూలై 22 : రైతులు 7వ విడుత రైతు బీమాను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి.వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. జూలై 18 వరకు డిజిటల్ సంతకం చేసి పట్టాదారు పుస్తకం పొంది ఆగస్టు 14, 1965 నుంచి 2006, ఆగస్టు 14 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే బీమాకు అర్హులని పేర్కొన్నారు.

తిరుమలగిరి(నాగారం) : కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు రైతు బీమాకు ఆగస్టు 5లోగా దరఖాస్తు చేసుకోవాలని నాగారం మండల వ్యవసాయాధికారి పెండొడ గణేశ్ అన్నారు. మండల వ్యవసాయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్ కార్డు జీరాక్స్ జత చేసి స్థానిక వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలన్నారు.

రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధన తొలగించాలి : సీపీఎం

మోతె, జూలై 22 : రైతు రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధన తొలగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు కోరారు. మోతె మండల కేంద్రంలో సోమవారం ఆయన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు రేషన్ కార్డులు మంజూరు చేసి, తరువాత నిబంధన పెట్టాలని సూచించారు.

కేంద్ర బడ్జెట్‌లో 'ఉపాధి'కి రూ.2.75లక్షల కోట్లు కేటాయించాలి : ధూళిపాళ

బొడ్రాయిబజార్, జూలై 22 : కేంద్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి రూ.2లక్షల 75వేల కోట్ల రూపాయలు కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజనాయుడు డిమాండ్ చేశారు. స్థానిక ధర్మభిక్షం భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశం మొత్తం మీద అతి తక్కువ వేతనం తెలంగాణలోనే ఇస్తున్నారని ఇది అత్యంత శోచనీయమన్నారు. రాష్ట్రంలో ఉపాధి కూలీల వేతనం రూ.172 మాత్రమేనని రోజుకు రెండుసార్లు ఫొటో అప్లోడ్ చేసే విధానానికి స్వస్తి పలుకాలని కోరారు. వ్యకాసం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు ఉన్నారు.

దాశరథికి నివాళి

దాశరథి కృష్ణమాచార్యులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిరుమలగిరి(తుంగతుర్తి), జూలై 22 : తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు జయంతిని తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుండగాని రాములుగౌడ్, పట్టణాధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్‌గౌడ్, బొంకూరి శ్యామ్, లకావత్ యాకునాయక్, తడకమళ్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, గునగంటి సంతోశ్‌గౌడ్, కొండగడుపుల వెంకటేశ్, బొజ్జ సాయికిరణ్, గోపగాని వెంకన్నగౌడ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి : ఎంపీడీఓ శ్రీనివాస్

పాఠశాలలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్

తిరుమలగిరి(నాగారం), జూలై 22 : ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులను ఉన్నత స్థితికి తీసుకు రావాలని ఎంపీడీఓ దారా శ్రీనివాస్ అన్నారు. నాగారం మండలం పసునూరు ఆదర్శ పాఠశాలను సోమవారం ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ కుంట రమేశ్‌కుమార్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మూడో తరగతి వరకు అంగన్‌వాడీలో బోధన సరికాదు : యూటీఎఫ్

గరిడేపల్లి, జూలై 22 : మూడో తరగతి వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యా బోధన అంటూ సీఎం రేవంత్ ప్రకటించడం సరికాదని యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ మండల బాధ్యుడు ఎలక సైదిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పష్టత లేకుండా తీసుకునే నిర్ణయాల వల్ల వ్యవస్థ నష్టపోయే అవకాశం ఉందని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని సంఘం ఆధ్వర్యంలో కోరారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ సైదులు

గరిడేపల్లి, జూలై 22 : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని గరిడేపల్లి ఎస్ఐ సైదులు అన్నారు. మండల కేంద్రంలో గల కస్తూర్బాగాంధీ విద్యాలయంలో విద్యార్థులకు పోలీస్ కళాబృందంతో సైబర్ నేరాలపై సోమవారం అవగాహన కల్పించారు. కళాశాల ఎస్ఓ శైలెజ, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, హోంగార్డ్ సత్తయ్య, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపి, గురులింగం, కృష్ణ, చారి, నాగార్జున విద్యార్థులు పాల్గొన్నారు.

మాదిగల మహాధర్నాను జయప్రదం చేయాలి : చింతబాబు మాదిగ

కోదాడటౌన్, జూలై 22 : ఎస్సీ వర్గీకరణ పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆగస్టు 9న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నాకు మాదిగలు అధిక సంఖ్యలో తరలి రావాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ పిలుపునిచ్చారు. పట్టణంలోని హరిజనవాడలో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఢిల్లీలో జరిగే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను సోమవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బాణాల అబ్రహం, పట్టణాధ్యక్షుడు ఏర్పుల చిన్ని మాదిగ, మండలాధ్యక్షుడు కందుకూరి నాగేశ్వర్‌రావు, బోలెపోగు స్వామి, పిడమర్తి బాబురావు, బొల్లెపోగు కాశి పాల్గొన్నారు.

పేకాడుతున్న 14మంది అరెస్టు

చింతలపాలెం, జూలై 22 : మండలంలోని నక్కగూడెం గ్రామంలో పేకాడుతున్న 14మందిని సోమవారం అదుపులోకి తీసుకొని, 9 సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం, రూ. 1.17లక్షల నగదు సీజ్ చేసినట్లు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమాల బాట పట్టాలి : సీపీఐ

బొడ్రాయిబజార్, జూలై 22 : జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారం కోసం సీపీఐ అనుబంధ ప్రజా సంఘాల బాధ్యులు ఆయా వర్గాల ప్రజలను సమీకరించి ఉద్యమాల బాట పట్టించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. స్థానిక ధర్మభిక్షం భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన పార్టీ సబ్ కమిటీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, దీకొండ కోటయ్య, మల్లయ్య, దొంతగాని సత్యనారాయణ ఉన్నారు.

ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

అర్వపల్లి, జూలై 22 : ఈ నెల 26, 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగే ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో కార్యక్రమానికి ఫొటోగ్రాఫర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లాలు కోరారు. దీనికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం ఆయన మండల కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరు యాదగిరి, బండారు లాలు, శిగ జాని, జానయ్య, బాలరాజు, శోభన్, మహేశ్, సురేశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు మెమోలు

కొండమల్లేపల్లి, జూలై 22 : మండలంలోని గన్యానాయక్‌తండా గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, కొండమల్లేపల్లి పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు డివైడర్ మధ్యలో పెట్టిన హరితహారం మొక్కలను పట్టించుకోక పోవడంతో ఎండిపోయాయి. ఈ విషయమై నమస్తే తెలంగాణ దిన పత్రికలో జూన్ 30న 'పచ్చదనంపై పట్టింపేది ?' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన జిల్లా అధికారులు ఈ విషయమై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ రాంరెడ్డిని ఆదేశించారు. దాంతో క్షేత్ర స్థాయిలో విచారణ జరిపిన ఎంపీడీఓ గాన్యానాయక్‌తండా, కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శులకు మెమోలు జారీ చేశారు. అయితే ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటినట్లు ఎంపీడీఓ ఉన్నతాధికారులకు నివేదిక అందించారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి : సీడీపీఓ

రామగిరి అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న సీడీపీఓ తూముల నిర్మల

నీలగిరి, జూలై 22 : అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని, చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చేలా వారిని ప్రోత్సహించాలని నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల ఆదేశించారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని రామగిరి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. అనంతరం నాగార్జునకాలనీ, యాటకన్నారెడ్డి కాలనీల్లో నిర్వహించిన అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. గర్భిణులు, బాలింతలతో మాట్లాడి వారికి అందుతున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బొబ్బిలి శ్రీలక్ష్మి, ఎం. మంగా, కరంటోత్ సుశీల, కె.విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడీఓ

హాలియా, జూలై 22 : సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ సుజాత సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ప్రతిరోజు విధులకు హాజరు కావాలని, ముందస్తు అనుమతి లేకుండ గైర్హాజరు కావద్దన్నారు. చిన్నపిల్లలు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, లెప్రసీ బాధితులను నిత్యం పర్యవేక్షించాలని సూచించారు.


మన్నె సదాశివారెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల

పలు కుటుంబాలను మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

సూర్యాపేట రూరల్, జూలై 22 : కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న జనగాం క్రాస్ రోడ్డులోని మన్నె సదాశివారెడ్డిని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, పట్టణ సామిల్లర్స్ అండ్ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంక్షేమ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు తౌడోజు సలేంద్రచారి తల్లి తౌడోజు కనకమ్మ ఇటీవల మృతి చెందింది. ఆమె చిత్ర పటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోపగాని వెంకటనారాయణగౌడ్, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, గండూరి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

అడుగుకో గుంత..

చౌటపల్లి గ్రామంలో తారురోడ్డుపై ఏర్పడిన పెద్ద గుంత

మఠంపల్లి, జూలై 22 : మట్టపల్లి నుంచి హుజూర్‌నగర్‌కు వెళ్లే రోడ్డు అడుగుకో గుంతతో ప్రమాదకరంగా మారింది. సిమెంట్ పరిశ్రమలు అధికంగా ఉండడం, ఆంధ్రా సరిహద్దు దగ్గర కావడంతో భారీ లారీలు నిత్యం వేలాదీగా ఇదే రోడ్డులో ప్రయాణిస్తుంటాయి. దీంతో రోడ్డు మొత్తం పెద్ద గుంతలు పడి కొద్ది రోజులకే దెబ్బతిన్నది.

ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నామని, గుంతలు పడి నెలలు గడుస్తున్నా అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు వర్షాలు పడడంతో ఆ గుంతల్లో నీళ్లు చేరి మరింత ప్రమాదకరంగా మారాయని వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

ఆదమరిస్తే అంతే!

19వ వార్డులో కల్వర్టు కూలి తేలిన ఇనుప రాడ్లు

కోదాడ రూరల్,జూలై 22 : కోదాడ – గుడిబండ ప్రధాన రహదారిలోని పెట్రోల్ బంక్ ఎదురుగా 19వ వార్డు ప్రధాన రహదారిలోని కల్వర్టు సగం కూలి, ఇనుప రాడ్లు తేలి ప్రమాదకరంగా మారింది. ఇళ్ల నిర్మాణాల కోసం అర్ధరాత్రి భారీ వాహనాలతో మట్టి, ఇసుకను కల్వర్టు మీది నుంచి తరలించడంతోనే సగ భాగం కూలిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిత్యం రాకపోకలు సాగించే ఈ దారిపై వాహనదారులు ఆదమరిస్తే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని వార్డు ప్రజలు భయపడుతున్నారు. కల్వర్టు కూలి మూడ్రోజులు దాటినా ఇప్పటివరకు ఏ నాయకుడు, అధికారి స్పందించడం లేదని వాపోతున్నారు. వెంటనే కొత్త కల్వర్టు నిర్మించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి

- ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నీలగిరి, జూలై 22 : పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశించారు. సోమవారం పోలీస్ గ్రీవెన్స్ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబర్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. సుమారు 40 ఫిర్యాదులు రాగా వాటిపై సంబందిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడ